మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
బుధవారం , సెప్టెంబర్, 23, 2026
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM

### నిమజ్జనానికి తరలివస్తున్న వినాయక విగ్రహాలు..
## ట్యాంక్‌బండ్ వద్ద ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** నగరంలోని ట్యాంక్‌బండ్ పరిసరాల్లో వినాయక నిమజ్జనాల సందడి కొనసాగుతోంది. నవరాత్రులు పూర్తవడంతో నిమజ్జనానికి వినాయక విగ్రహాలు తరలివస్తున్నాయి. గణనాథుని నామస్మరణతో ట్యాంక్‌బండ్ పరిసరాలు మారుమోగుతున్నాయి. వినాయక విగ్రహాల నిమజ్జనాల నేపథ్యంలో ట్యాంక్‌బండ్ చుట్టూ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వెంటనే అలర్ట్ అయిన పోలీసులు.. రద్దీకి అనుగుణంగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. నిమజ్జన మార్గాల్లో ప్రత్యేక బారికేడ్లు, ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ పరిసరాల్లో పోలీసులు నిరంతరాయంగా పర్యవేక్షణ చేస్తున్నారు. నిమజ్జనానికి వచ్చే వాహనదారులు.. పోలీసులకు సహకరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు పోలీసు, ఇతర విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు. నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేలా భద్రతా ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ట్యాంక్‌బండ్ రూట్ కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ప్రజలకు పోలీసులు సూచనలు చేస్తున్నారు.

# రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది:

### జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం

- జూరాల నీటి విడుదలపై కేటీఆర్
- పోరాడితో పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్
- రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య



**హైదరాబాద్ :** జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. “పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప” అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని రైతులకు అం డగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం, తెలంగాణ ప్రజల కనీస అవసరాలను తీర్చేలా ఈ ప్రభుత్వాన్ని ప రుగులు పెట్టించడమే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రధాన కర్త వ్యమని స్పష్టం చేశారు. రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎట్టకేలకుదిగొచ్చినీటినివిడుదల చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

# దసరాకు ‘చేయూత’




**రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లాలో కొంత భాగం జీహెచ్ఎంసీ పరిధిలో ఉండగా ప్రస్తుతం చేయూత పింఛన్ల కింద 1,90,950 మంది లబ్ధిదారులకు నెలవారీగా రూ.43.72 కోట్లు పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో ఎంత మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తారన్నది ఉన్నతాధికారులు వెల్లడించనున్నారు. అయితే జిల్లాయంత్రాంగం మాత్రం కొత్త పింఛన్లపై వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. దరఖాస్తుల పరిశీలనను ఈ నెలాఖరు వరకు కొనసాగించనున్నారు. ఈ నెలలోనే పరిశీలన పూర్తి చేసి కొత్త పింఛన్లు అందించాలని భావించినప్పటికీ, సర్టిఫికెట్ల జారీ, క్షేత్రస్థాయి ధ్రువీకరణలో ఏర్పడిన సమస్యలతో జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. వచ్చేనెల మొదటి వారంలో లబ్ధిదారులను ఖరారు చేసి, దసరా నుంచి కొత్త పింఛన్లు పంపిణీ చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఆగస్టు 9 నుంచి సెర్ప్ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించింది. తర్వాత సెప్టెంబరు 15వరకు గడువు పొడగించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులురాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 2.5లక్షల వరకు కొత్త పింఛన్లకు అనుమతించింది. అర్హతలు, ఆదాయ పరిమితులు, కుటుంబ పరిస్థితులు, కేటగిరీకి చెందిన ఆధారాలను అధికారులు పరిశీలించిన తర్వాతనే తుది జాబితా సిద్ధం చే యనున్నారు. కొత్త పింఛన్లలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. వీటిలో ఒంటరి మహిళల అర్హతను నిర్ధారించేందుకు అవసరమైన పత్రాలు ప్రధాన సమస్యగా మారాయి. వివాహం జరిగి విడిపోయిన మహిళలకు విడాకుల పత్రం లేనిపక్షంలో కోర్టు ఉత్తర్వులతోపాటు కనీసం ఏడాదిగా ఒంటరిగా ఉన్నట్టుగా ధ్రువీకరణ అవ సరం. వివాహం కాని మహిళలకు కూడా నిర్దేశిత వయసు, స్థానిక నివాస పరిస్థితులకు అనుగుణంగా ధ్రువీకరిస్తున్నారు. ఒంటరి మహిళల కు గ్రామీణ ప్రాంతాల్లో తహసీల్దార్ల తోపాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్, నగర పాలక సం స్థల కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్ల ద్వారా ధ్రువీకరణకు అవకాశం కల్పిం చారు. దీంతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక గీత, చేనేత, డయాలసిస్, పైలేరియా, తదితర పింఛన్ల మంజూరుకు సంబంధిత శాఖల నుంచి జారీచేసిన ధ్రువీకరణ పత్రాల ఆధారంగా పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

‘ది ప్యారడైజ్’ కోసం నాని ప్రత్యేక విజ్ఞప్తి..

## సీఎం రేవంత్ స్పందన ఇదే




**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** ‘ది ప్యారడైజ్’ సినిమాకు సంబంధించి నేచరల్ స్టార్ నాని చేసిన ప్రత్యేక విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. భద్రతా మార్గదర్శకాలను గౌరవించినందుకు నానికి అభినందనలు తెలియజేశారు. యువ తెలంగాణ దర్శకుడు ఓదెల శ్రీకాంత్‌కు ప్రశంసలు కురిపించారు. ప్రజా భద్రత, జనసమూహ నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తును పరిశీలించిన అనంతరం పోలీసులు నిర్ణయం తీసుకుంటారని ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.కగా.. నేచురల్ స్టార్ నాని నటించిన ‘ది ప్యారడైస్’ సినిమా ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ‘ది ప్యారడైజ్’ ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ఓ థియేటర్‌కు వెళ్లి ప్రేక్షకులతో కలిసి చూసేందుకు అనుమతి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని నాని కోరారు. అమల్లో ఉన్న అన్ని అవసరమైన ప్రోటోకాల్స్, భద్రతా మార్గదర్శకాలను తప్పకుండా పాటిస్తామని చెప్పారు. ప్రజల భద్రతకే తమ తొలి ప్రాధాన్యమని, తన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని నాని కోరారు.

### మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలు..
## జూరాల నుంచి నీరు విడుదల



**మహబూబ్‌నగర్ జిల్లా, సెప్టెంబర్ 23 :** తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలతో జూరాల నుంచి నీటిని అధికారులు విడుదల చేశారు. మంత్రి ఆదేశాలతో వెంటనే జూరాల నుంచి నీటిని విడుదల చేశారు. ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేశారు. కుడి కాల్వ నుంచి 350 క్యూసెక్కులు, ఎడమ కాలువ నుంచి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రైతుల సాగునీటి అవసరాల మేరకు మంత్రి ఈ ఆదేశాలు జారీ చేశారు. కాగా, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఈరోజు (బుధవారం) సమావేశం కానున్నారు. జూరాలకు నీటి విడుదల, పలు అంశాలపై మంత్రులు చర్చించనున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగానికి కృష్ణా నీటిని విడుదల చేయాలని సీఎం డీకే శివకుమార్‌కు నిన్న రాత్రి మంత్రులు వినతి పత్రం సమర్పించిన విషయం తెలిసిందే.

### ఆదిలాబాద్ రిమ్స్ పిల్లల వార్డులో ఏసీ పేలిన ఘటన -
## ఐదుకు చేరిన మృతుల సంఖ్య



**ఆదిలాబాద్:** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో పిల్లలవార్డులోని నియోనాటల్ స్పెషల్ కేర్ యూనిట్- ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఘటనలో మృతిచెందిన చిన్నారుల సంఖ్య ఐదుకు చేరింది. ఆసిఫాబాద్ జిల్లా లిం ాపూర్‌కు చెందిన దుర్గబాయి బిడ్డ రిమ్స్‌లో మృతి చెందారు. ఇంద్రవెల్లి మండలం దుబ్బగూడకు చెందిన నాగుబాయి బిడ్డను నిర్మల్‌కు తరలిస్తుండగా మృత్యువాత పడ్డారు. సోమవారం అర్ధరాత్రి రిమ్స్? ఆస్పత్రిలో ాజ పేలి దట్టంగా పొగ అలముకుంది. ఆ సమయంలో ఇంక్యూబెటర్లలో 27 మంది పసికందులు చికిత్స పొందుతుండగా, పొగ కారణంగా వారికి ఊపిరి ఆడని పరిస్థితి నెలకొంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, వైద్యాధికారులు, అద్దాలను పగలగొట్టి పసికందులను బయటకు తీసుకొచ్చారు. అప్పటికే ఇచ్చోడకు చెందిన సలీం ఐదురోజుల చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. అనంతరం మరో చిన్నారి కూడా ప్రాణాలు విడిచింది. పరిస్థితి విషమంగా ఉన్న 20 రోజుల చిన్నారిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ చిన్నారి మృతి చెందింది. తాజాగా మృతిచెందిన పసికందుల సంఖ్య ఐదుకు చేరింది. ఏసీ పేలి కలకలంఅర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా ఏసీ పేలిపోవటం కలకలం సృష్టించింది. ఈ ఘటనతో ఉలిక్కిపడిన సిబ్బంది హాహాకారాలతో భయానక వాతావరణం నెలకొంది. ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో రౌండ్స్‌కు వచ్చిన డైరెక్టర్ జైసింగ్ విషయం తెలుసుకొని సిబ్బంది సహా అంబులెన్స్ డ్రైవర్లతో కలిసి ఎన్ఎన్‌సీయూ వెళ్లగా ఊపిరి ఆడనీయకుండా దట్టమైన పొగ అలముకుంది. ఈ ఘటన గురించి తెలుసుకున్న కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ హుటాహుటిన రిమ్స్ ఆసుపత్రికి చేరుకున్నారు. దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను ఓదార్చే ప్రయత్నం చేశారు. “నేను ఒక పేషెంట్?ను చూడటానికి వచ్చాను. ఆస్పత్రి డైరెక్టర్?తో మాట్లాడుతున్న క్రమంలో ఒక నర్సు వచ్చి బ్లాస్ట్? అయ్యి పొగ వస్తుందని చెప్పడంతో అందరం లోపలికి వెళ్లాం. అప్పటికే నల్లటి పొగ కమ్ముకుంది. మొత్తం చీకటిగా ఉంది. కరెంటు కూడా లేదు. కొంతమంది పసిపిల్లలను బయటకు తీసుకొచ్చాం.

### నేడు ఏపీ కేబినెట్ భేటీ.. అమరావతి, పెట్టుబడులపై
# కీలక నిర్ణయాలు!



**అమరావతి, సెప్టెంబర్ 23::** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నేడు జరగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలోని సచివా లయంలో ఈ భేటీ నిర్వహించనున్నారు. సచివా లయం మొదటి బ్లాక్‌లో ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కానున్న ఈ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెల పనున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) సమావేశాల్లో తీసుకున్న నిర్ణయా లకు ఈ భేటీలో మంత్రివర్గం ఆమోదముద్ర వేయనుంది. ప్రధానంగా అమరావతి పునర్ని ర్మాణం, రాజధానిలో మౌలిక సదుపాయాల కల్ప న, భూ సమీకరణ సంబంధిత అంశాలు అజెం డాలో ప్రముఖంగా ఉండనున్నాయి. వీటితో పాటు రాష్ట్రానికి నూతన పెట్టుబడులను ఆకర్షిం చే అంశాలపై కూడా కేబినెట్ దృష్టి సారించ నుంది. ఐటీ రంగంలో సుమారు రూ. 526 కోట్లకు పైగా విలువైన పెట్టుబడి ప్రతిపాదనలకు ఈ సమావేశంలో ఆమోదం లభించే అవకాశం ఉంది. అదేవిధంగా, రాష్ట్రంలోని వర్షాభావం, కరువు పరిస్థితులు, తుపాను ప్రభావం మరియు తాజా రాజకీయ పరిణామాలపై కూడా ఈ సందర్భంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది.

బుధవారం ,
సెప్టెంబర్, 23, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ఎఫ్ఎల్ఎన్ సమావేశంలో విద్యార్థుల అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి





**చిలిపిచెడ్. సెప్టెంబర్ 23 ప్రజావాణి**
మండల విద్యాధికారి పి. విఠల్ ఆధ్వర్యంలో చిలిపి చెడ్ మండలంలోని పాఠశాల సముదాయ స్థాయిలో ఎఫ్ఎల్ఎన్ (పునాది అక్షరాస్యత మరియు సంఖ్యా జ్ఞానం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం, చదవడం-రాయడం, గణిత నైపుణ్యాలను మెరుగుపరచడంపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మండల విద్యాధికారి పి. విఠల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల స్థాయిని గుర్తించి, అవసరమైన వారికి నిరంతర ప్రత్యేక మద్దతు బోధన, ప్రత్యేక సాధన మరియు వ్యక్తిగత శ్రద్ధ అందించాలని తెలిపారు. చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాల్లో నిరంతర అభ్యాసం కల్పిస్తూ, విద్యార్థుల పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. ప్రతి విద్యార్థిలో అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించి, మెరుగైన ఎఫ్ఎల్ఎన్ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని మండల విద్యాధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి రమేష్, ధనమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కల్లేపల్లి గ్రామంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం



**బెజ్జంకి, సెప్టెంబర్ 23 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం 'స్వచ్ఛతా హి సేవా 2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బిగుల్లా మోహన్ ఆధ్వర్యంలో గ్రామంలోని మురుగు కాల్వలు, వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆకుల రాకేష్ మాట్లాడుతూ స్వచ్ఛతే సేవ అని, పరిశుభ్రమైన గ్రామమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ 'మన ఊరు--మన బాధ్యత'గా భావించాలని అన్నారు. చెత్త రహిత గ్రామ నిర్మాణానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్, పారిశుద్ధ్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ఠ పోలీస్ బందోబస్తు

**- ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి: దామెర ఎస్సై వీరభద్రరావు**
**- విద్యుత్ తీగలు, చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలి.. పోలీసుల సూచన**



**దామెర:** గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు దామెర పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు, యువత పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు.

**ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తలు**
గణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగల విషయంలో నిర్వాహకులు ప్రత్యేక అప్రమత్తత పాటించాలని ఎస్సై వీరభద్రరావు సూచించారు. విగ్రహాలను తరలించే మార్గంలో విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు ఉన్న ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలకు అవకాశం లేకుండా ఊరేగింపు మార్గాన్ని పరిశీలించుకోవాలని, ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

**చెరువుల వద్ద భద్రతా చర్యలు పాటించాలి**
గణేష్ నిమజ్జనం నిర్వహించే చెరువులు, నీటి వనరుల వద్ద భక్తులు, యువత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. నిమజ్జనానికి వచ్చే చిన్నారులను తల్లిదండ్రులు, నిర్వాహకులు జాగ్రత్తగా పర్యవేక్షించాలని తెలిపారు. లోతైన నీటిలోకి వెళ్లకుండా, ప్రమాదకర ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు.
- నిమజ్జనం కోసం నిర్దేశించిన ప్రాంతాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలి.
- చెరువుల వద్ద రద్దీని నియంత్రిస్తూ పోలీసుల సూచనలను పాటించాలి.
- ఈత రాని వ్యక్తులు లోతైన నీటిలోకి వెళ్లకూడదు.
- పిల్లలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

**శాంతిభద్రతలకు సహకరించాలి**
నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు సహకరించాలని ఎస్సై వీరభద్రరావు కోరారు. డీజేలు, అధిక శబ్దం, ఇతర నిబంధనలకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ సూచనలను పాటించాలని తెలిపారు. ఎలాంటి గొడవలకు తావులేకుండా భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించాలని సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని దామెర పోలీసులు పిలుపునిచ్చారు.

# గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు టీ-షర్టు, బహుమతుల పంపిణీ

**- మాజీ ఎంపీటీసీ ఆడదావుత్ వాలి హాంజీ**





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 23**
దామరచర్ల మండలం జైత్రం తండాలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు టీ-షర్టు, అలాగే ఆటపాటల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జైత్రం తండా మరియు జాలాబాయి తండాలలోని యువతకు మాజీ ఎంపీటీసీ ఆడదావుత్ వాలి హాంజీ నాయక్ సౌజన్యంతో ఈ టీ-షర్టు, బహుమతులను అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత భక్తిశ్రద్ధలతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించుకోవాలని, ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సక్రి మంగ్తా నాయక్, తండా యూత్ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేయడమే న్యాయవ్యవస్థ యొక్క లక్ష్యం.

**పేదప్రజల కోసం ఉచిత న్యాయ సలహాలు.**
**హనుమకొండ సీనియర్ సివిల్ జడ్జి హైమా పూజిత.**



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**
న్యాయవ్యవస్థ ప్రజల వద్దకే వస్తుందని హనుమకొండ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా లీగల్ సెల్ అథారిటీ నేరెళ్ల వెంకట హైమా పూజిత అన్నారు మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచు మునిగడప లావణ్య ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు ఆమె ప్రజలతో మాట్లాడుతూ పేదవారికి ఉచితంగా న్యాయం అందించడానికి ప్రజల వద్దకు వచ్చినట్లు తెలిపారు అందరికీ చట్టం న్యాయం గురించి తెలియకపోవచ్చు అందుకే ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు గ్రామాలలో రైతు సమస్యలు బోలెడు ఉంటాయని అందరికీ చట్టం గురించి తెలియకపోవచ్చు అన్నారు భూమి కొనుగోలు చేసినప్పుడు దాన్ని సర్వే చేసి ఈసి తీసుకున్న తర్వాతనే కొనుగోలు చేయాలన్నారు. అలాగే తొందరపాటుతనంతో కొనుగోలు చేసి ఇబ్బందుల పడవద్దు అన్నారు చిన్నపిల్లలను మంచిగా చదివించాలని తెలిసి తెలియక ఎవరైనా పనిలో పెట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు అదేవిధంగా. గ్రామాలలో 18 నిండకముందే ఆడపిల్లలకు పెళ్లి చేస్తే తమకు తెలపాలన్నారు ఆడపిల్లలకు 18 మగవారికి 21 నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని పలికారు. అలా ఎవరైనా చేస్తే 1098 కి కాల్ చేయాలన్నారు. అదేవిధంగా గుర్తుతెలియని వ్యక్తులకు ఓటిపి చెప్పకూడదు ఆ విధంగా తెలిసి తెలియక చేసిన తప్పుల వలన ఓటీపీ చెప్పి డబ్బులు పోగొట్టుకున్న వారు చాలా మంది ఉన్నారు అన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అడ్వైజర్ రవికుమార్ మాట్లాడుతూ గతంలో న్యాయం కోసం జిల్లా కేంద్రంలోని కోర్టులకు తిరిగి ప్రజలు ఇబ్బందులు పడి వెళ్లే వారన్నారు ఇప్పుడు సుప్రీంకోర్టు ప్రజల వద్దకు న్యాయవ్యవస్థ రూపొందించి మొబైల్ కోర్టు ఫలితం ఏర్పాటు చేసిందన్నారు త్వరలోనే అన్ని జిల్లాలకు మండల కేంద్రాలకు మొబైల్ కోర్టులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ రమేష్, ఉపసర్పంచి రాజు, టైపిస్టు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపెల్లిగూడెం లో రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగింపు





**ప్రజావాణి సెప్టెంబర్ 23** కమలాపూర్ మండలం మర్రి పెల్లిగూడెం నుండి కమలాపూర్ ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రమాదకరంగా రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను బుధవారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి సర్పంచ్ కదుర్ కవిత – తిరుపతి ఆధ్వర్యంలో వంగపల్లి బార్డర్ నుంచి మర్రిపల్లిగూడెం వరకు గుండేడు బార్డర్ నుండి మర్రిపల్లిగూడెం వరకు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి రోడ్డుకు అడ్డుగా ఉన్న ప్రమాదకరంగా ఉన్నటువంటి చెట్టు కొమ్మలను తొల గించడం జరిగింది ఈ సందర్భంగా మర్రిపల్లిగూడెం సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డు పై వచ్చే రాకపోకలకు అడ్డుగా ఉన్నందున ప్రయాణికులకు ఇబ్బందులకు గురి అవుతున్నారని మరియు ప్రమాదాలు జరుగుతున్నాయని అడ్డుగా ఉన్నటువంటి చెట్టు కొమ్మలను తొలగిస్తున్నామని స్పష్టం చేశారు

# యువతను నట్టేట ముంచిన కూటమి సర్కార్ - భవిష్యత్ అంధకారంలోకి నెట్టారు..

**9.9 శాతం యువత మహిళలూ,రోడ్డున పడ్డార**
**డీఎస్సీలో జరిగిన స్కాం పై సీబీఐ విచారణ చేయలి..**
**ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులకు భయపడేది లేదు పర్వం - భయపడేది లేదు,**
**వైయస్ఆర్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు**
**పలాస ప్రజావాణి ప్రతినిధి**



రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న తీవ్ర నిరుద్యోగ సమస్య, కూటమి ప్రభుత్వ డీఎస్సీలో జరిగిన భారీ స్కాం పై వైయస్ఆర్సీపీ శ్రీకాకుళం జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు బుధవారం పలాసలోని వైయస్ఆర్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్ర ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన తాజా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువతలో నిరుద్యోగ రేటు 9.9 శాతంగా ఉందని, అంటే దాదాపు పది మందిలో ఒకరు ఉద్యోగం లేకుండా రోడ్డున పడ్డారని, అందులోనూ గ్రామీణ ప్రాంతాల్లో 8.2 శాతం ఉంటే పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని, పట్టణ పురుషుల్లో 11.8 శాతం, పట్టణ మహిళల్లో ఏకంగా 18.9 శాతం నిరుద్యోగం ఉందని, అంటే చదువుకున్న మహిళలు, డిగ్రీలు, పీజీలు చేసిన యువతులు కూడా ఉద్యోగాలు లేక ఇళ్లకే పరిమితం అవుతున్నారని, ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని అన్నారు, 2014 ఎన్నికల్లో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం పదేళ్లలో ఆ హామీని పూర్తిగా విస్మరించిందని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లోనే 30 లక్షలకు పైగా పోస్టులు, రైల్వే శాఖలో 2.5 లక్షలు, బ్యాంకుల్లో 2 లక్షలు, పోస్టల్, డిఫెన్స్ తదితర శాఖల్లో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదని, ఉన్న ఉద్యోగాలను కూడా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, తాత్కాలిక ప్రాతిపదికన నింపుతూ యువతను దోచుకుంటున్నారని, దీంతో ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు, అంతేకాకుండా నిరుద్యోగం పెరగడానికి అనేక అదనపు కారణాలు ఉన్నాయని ఆయన వివరించారు, మొదటిది డిగ్రీలకు, నైపుణ్యాలకు మధ్య భారీ అంతరం ఉందని, లక్షలాది మంది ప్రతి ఏటా డిగ్రీలు, బీటెక్ లు, ఎంబీఏలు పట్టుకుని బయటకు వస్తున్నా ఇండస్ట్రీకి కావాల్సిన స్కిల్స్ లేకపోవడంతో ఉద్యోగాలు రావడం లేదని, స్కిల్ డెవలప్ మెంట్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, రెండవది ప్రైవేట్ రంగంలో లేఆఫ్స్ తో యువత విలవిలలాడుతోందని, ఐటీ, తయారీ, స్టార్టప్ రంగాల్లో వేలాది మంది ఉద్యోగాలు కోల్పోతున్నారని, కొత్త నియామకాలు లేక నిరుద్యోగం మరింత పెరుగుతోందని, మూడవది పెట్టుబడులు, పరిశ్రమలు లేకపోవడం అని, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోవడం, ఉన్న కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో వెనుకబడటంతో ఉపాధి అవకాశాలు సన్నగిల్లాయని, నాలుగవది పోటీ పరీక్షల్లో జాప్యం, అవకతవకలు అని, ఎస్ఎస్సీ, యూపీఎస్సీ, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్లు సకాలంలో రాక, వచ్చినా కోర్టు కేసులు, లీకేజీలు, సర్వర్ సమస్యలతో యువత ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని, దీంతో కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగి లక్షల రూపాయలు ఖర్చు చేసి కూడా ఉద్యోగం రాక అప్పుల పాలవుతున్నారని అన్నారు, ఇక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం యువతను పూర్తిగా మోసం చేసిందని దుర్యోధనరావు ధ్వజమెత్తారు, ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం, ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తాం, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం, నిరుద్యోగ భృతి 3 వేలు ఇస్తామని, విదేశీ విద్య, స్కిల్ యూనివర్సిటీలు అంటూ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, జగన్మోహన్ రెడ్డి హయాంలో 5 ఏళ్లలో 2 లక్షల 10 వేలకు పైగా శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు, సచివాలయ వ్యవస్థ ద్వారా 1.30 లక్షల ఉద్యోగాలు, ఆర్టీసీ విలీనం, 6 వేలకు పైగా వైద్యుల నియామకం వంటి చారిత్రక నిర్ణయాలతో యువతకు భరోసా ఇస్తే, ఈ ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ కూడా సరిగా ఇవ్వలేకపోయిందని, అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీలోనే పెద్ద స్కాం జరిగిందని ఆరోపించారు, ప్రశ్నాపత్రాల లీక్, ఒకే హాల్ లో పక్కపక్కనే కూర్చున్న అభ్యర్థులకు ఒకేలాంటి మార్కులు రావడం, సిలబస్ కు సంబంధం లేని ప్రశ్నలు, సర్వర్ డౌన్ పేరుతో అభ్యర్థులను గంటల తరబడి ఇబ్బందులకు గురి చేయడం, సాధారణీకరణ పేరుతో మార్కుల గోల్ మాల్ వంటి అక్రమాలు చోటు చేసుకున్నాయని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని వైసీపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు, నిజాయితీగా పరీక్ష రాసిన వేలాది మంది అభ్యర్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని అన్నారు, ఈ స్కాం పై ప్రశ్నించిన వైయస్ఆర్సీపీ నేతలపై, విద్యార్థి సంఘాలపై, సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని, అక్రమ కేసులు, అర్ధరాత్రి అరెస్టులు, పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతూ ప్రజాస్వామ్యస్ఆర్సీపీ ఎలాంటి అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడేదీమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన రాయితీలు, మార్కెటింగ్ సౌకర్యం లేక ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయని, దీంతో డిగ్రీలు, బీటెక్ లు, పీజీలు చదివిన యువత ఉద్యోగాలు లేక జీడీ పీకలు తీయాల్సిన దుస్థితి ఏర్పడిందని, లేదా బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని, జగనన్న హయాంలో జీడీ రైతులకు, కార్మికులకు అండగా నిలిచి మద్దతు ధర, పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తే, ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రాష్ట్ర మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ వైసీపీ ఇన్ చార్జ్ డాక్టర్ సీదిరి అప్పలరాజు నాయకత్వంలో ప్రతి అన్యాయాన్ని నిలదీస్తామని, యువత పక్షాన నిరంతరం పోరాడతామని, 2029లో జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే యువతకు ఉద్యోగాల భరోసా దక్కుతుందని, పలాస జీడీకి పూర్వ వైభవం వస్తుందని అన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com